# పదచదరంగం

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15, 2007.* **కూర్పు : సుశ్రీ.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | X | 4 | 5 | X | 6 |
| 7 | | | X | 8 | | 9 | |
| | X | 10 | 11 | | | | |
| 12 | 13 | | | | X | 14 | |
| 15 | | X | 16 | | 17 | | X |
| X | 18 | 19 | X | X | 20 | | 21 |
| 22 | | | 23 | 24 | | X | |
| | X | 25 | | | | | X |

**ఆధారములు**

**అడ్డం:** 1. అబద్ధము కాదు. (3)

4. ఓ చక్రవర్తి, దయాశీలి. (2)

7. చిన్న కొమ్మ, రెమ్మ. అస్తవ్యస్తంగా.(3)

8. కుక్క. (4)

10. 'ఒక సంవత్సరము' (4 అక్షరములు) మధ్యలో 'పన్నగము' (2 అక్షరములు). (6)

12. చెడుపు, చిల్లంగి వంటివి. (5)

14. 'కడ'లో కడ అక్షరం, 'రాక'లో మొదటి అక్షరం. (2)

15. 'నిడుపు'లో అంత్యాక్షరం మాయం. కుడి నుండి ఎడమవైపు. (2)

16. తిరుపతి వెళ్ళే వారు చాలామంది ఏడుకొండలవానికి ఇవి చెల్లించుకుంటారు. (4)

18. హిందీలో వేడి, 'విజయనగరం'లో ఉంది. (2)

20. విషం. (3)

22. చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి నాటకం. చివర పూర్ణానుస్వారముతో గాక 'ము'తో ముగుస్తుంది. (6)

25. ఏదేని విషయము గురించి అతిగా చెప్పుట.(5)

**నిలువు:** 1. శివుడు. (5)

2. వెండి నూలు. ~~ఈ~~ అంచు పంచెలకు అందాన్నిస్తుంది. హ్రస్వంతో ముగుస్తుంది. (2)

3. తిరుగుబాటు, పోరాటము. అస్తవ్యస్తంగా. (4)

4. శ్రీకృష్ణుని చక్రాయుధమునకు బలి అయినవాడు. (5)

5. లవము, హారములతో కూడినది. కాని మొదటి అక్షరమునకు వత్తు, రెండవ అక్షరములోని ద్విత్వము మాయం. (3)

6. కచక పదము. మొదటి రెండక్షరములు 'రాముడు'లో మొదటి రెండు అక్షరములు. (4)

9. బెల్లం తయారీకి ముఖ్యమైన ముడి సరకులో (6 అక్షరములలో) మొదటి అక్షరం, క కు కొమ్ము 'అబ్రకదబ్ర'. అక్షరములు తడబడ్డాయి. (5)

11. నమస్కరించతగినది. (3)

13. విష్ణుని నిద్ర. తలక్రిందులుగా. (4)

17. వేలుపులో చివరి అక్షరము, తికమకగా యోగము. (4)

19. ఆవలి ఒడ్డు తెలియనిది, పూర్ణానుస్వారముతో. తలక్రిందులుగా. (3)

21. కీర్తనని పాడేటప్పుడు రాగం మరియు --- అవసరం. తలక్రిందులుగా. (2)

22. గమనము, దిక్కు, అండ. (2)

23. కీర్తి, ప్రసిద్ధి, ప్రశంస. (2)

24. 'నాశనము'లో మధ్య సగం. క్రిందనుండి పైకి. (2)

*తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోపల ముందుగా అందుకున్న సమాధానమునకు బహుమతి ఇవ్వబడును.*